# సోషల్ మీడియా గ్రూపుల్లో జిల్లా అధికారులందరూ
# భాగస్వాములు కావాలి

- మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై
- యువతకుఅవగాహన కల్పిస్తున్నాం
- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఫిబ్రవరి 21 నవభూమి** సోషల్ మీడియా గ్రూపుల్లో జిల్లా అధికారులందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.ఆదేశించారు.శుక్రవారం ఉదయం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్,జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తాను మరియు జిల్లా ఎస్పీ నిర్వహిస్తున్న సోషల్ మీడియా గ్రూపులో జిల్లా అధికారులు భాగస్వాములు కావాలన్నారు.అందులోప్రభుత్వ పథకాలు మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు తదితరఅంశాలపై అందిస్తున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆయాశాఖలకు చెందిన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ తదితర అనుబంధ శాఖలకు చెందిన రైతులు, విద్య,వైద్య,ఆరోగ్య శాఖలకు సంబంధించిన విద్యార్థినీ, విద్యార్థులు సంక్షేమ శాఖలకు సంబంధించిన లబ్ధిదారులను సోషల్ మీడియా గ్రూప్ ల్లో ఫాలోవర్స్ గా చేర్పించాలన్నారు. ఒక వారం తర్వాత అందుకు సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్ ,ఎస్పీలకు పంపాలన్నారు. ఇటీవల కాలంలో యువత ఎక్కువగా ఇంస్టాగ్రామ్ లో రీల్స్ చూస్తూ కాలాన్ని గడుపుతున్నారని, అలాంటి వారికి ప్రభుత్వంఅందిస్తున్న ముఖ్య సమాచారాన్ని అందుబాటులో ఉంచడం ద్వారా వారికి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.నాశ ముక్త్ భారత్ అభియాన్ క్రింద అనంతపురంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తి స్థాయి డి-అడిక్షన్ వార్డుకు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ వార్డుకు సంబంధించి ఖాళీలను భర్తీ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని జి జి హెచ్ సూపరిండెంట్ కు సూచించారు. వివిధ శాఖలకు చెందిన హాస్టల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం,అక్కడ ఉన్న కెమెరాలు పనిచేసేలాచర్యలు చేపట్టాలని, అందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని రెండు వారాల్లోపు కలెక్టరేట్ కు మరియు ఎస్పీకి నివేదిక ఇవ్వాలనిఅధికారులకు సూచించారు.వాటికి ఐ.పి.అడ్రస్ ఇచ్చి ఆ ఫీడ్ ను జిల్లా ఎస్పీ మరియు కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ కు పంపించాలన్నారు. ఎన్హెచ్ఎం కార్యక్రమం కింద ఏ తేదీన, ఎక్కడ శిక్షణ ఇచ్చారో కూడా తెలుపాలని డిఎంహెచ్ ఓ కు సూచించారు. జిల్లాలోని యువతకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలను చేపడుతున్న జిల్లాఎస్పీ మరియు పోలీస్ యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై యువతకుఅవగాహన కల్పిస్తున్నాం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జనవరి 17వ తేదీ నుండి ఈరోజు వరకు మూడు కేసులు నమోదు చేశామని, మొత్తం 11 మంది నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపామని, వారినుండి 5.100 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ గంజాయిని వారు మహారాష్ట్ర లోని సోలాపూర్ రైల్వే స్టేషన్ మరియు ఒరిస్సాలోని భువనేశ్వర్ రైల్వే స్టేషన్ వద్ద వుండే గంజాయి విక్రేతలనుండి వారు కొనుగోలు చేసి అనంతపురం, గుంతకల్ ప్రాంతాలలో ప్యాకెట్లుగా మార్చి విక్రయించడం జరుగుతోందన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇప్పటికే జిల్లాలో 145 అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సైబర్ సురక్ష పై కూడా గత వారంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1972 పై పోస్టర్లు తయారు చేస్తున్నామని, ఆ నంబర్ కి సమాచార అందించే వారివివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టల్లో కూడాసీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిందిగాఅధికారులకు ఎస్పీ సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, డిటిసి వీర్రాజు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి, సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి,జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు,వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్,డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జి హెచ్ సూపరిండెంట్ డా.వెంకటేశ్వరరావు, వైద్య ఆరోగ్యశాఖ, పాలిటెక్నిక్, జేఎన్టీయూ,ఎస్కేయు అధికారులు,ఆర్ ఎం ఆర్టీసీ, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.





నవభూమి
జిల్లా అనుబంధం
22 ఫిబ్రవరి,2025 శనివారం | పేజీలు:9
www.epaper.navabhoomi.in


# భూముల రీసర్వే వేగవంతంగా పూర్తి చేయడానికి
# చర్యలు తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**బాపట్ల - నవభూమి:**పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన భూముల రీసర్వే వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిన్నగంజాం మండలం మోటుపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద సర్వే చేపట్టిన గ్రామాల్లో సర్వే పనులు రైతుల సహకారంతో పూర్తి చేయాలని ఆయన చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేయబడిన గ్రామాల్లో సర్వే బృందాలు ఏర్పాటు చేసుకొని సర్వే పనులు చేపట్టాలని ఆయన సూచించారు. చిన్నగంజాం మండలం మోటుపల్లి గ్రామంలో 3వేల960 ఎకరాల భూములు ఉన్నాయని వీటన్నిటినీ రీ సర్వే చేపట్టడం జరుగు తుందన్నారు. మోటుపల్లి గ్రామానికి చెందిన పల్లపోలు శ్రీనివాసరావు అనే రైతు భూమిలో చేపట్టిన రీసర్వే పనులను పరిశీలించారు. రీ సర్వే పనులు ఎలా జరుగుతున్నాయనే విషయాల గురించి స్థానిక రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోటుపల్లి గ్రామంలోని ప్రసిద్ధ చారిత్మాత్మక వీరభద్ర స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. చినగంజాం గ్రామంలోని సాల్ట్ భూములను కలెక్టర్ పరిశీలించారు. చిన్నగంజాం లో సాల్ట్ భూముల్లో పనిచేసే రైతు కూలీలతో ఉప్పు తయారీ గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చినగంజాం ఉప్పు భూముల్లో పనిచేసే మహిళ కూలీ వెల్ల రాణి తాను కూలి పని చేసుకుంటూ గృహాన్ని నిర్మించుకున్నానని ఇంటి కోసం అప్పు తెచ్చినదానికి 3రూపాయల వంతున వడ్డీ కడుతున్నానని తనకు సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం నుండి శ్రీనిధి లేదా ముద్ర లోన్ ఇస్తామని కలెక్టర్ తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిన్నగంజాం లోని రామకోటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాదరావు, చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, చిన్నగంజాం తహసిల్దార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## పైడి చింతపాడులో ఘనంగా మాతృభాషా(తెలుగు భాష) దినోత్సవం

**తెలుగు భాష (అమ్మ భాష ) తీయనైనది**

**టిడిపి మహిళా నాయకురాలు ముంగర ఉమాదేవి**

**ముంగర ఉమాదేవి ఆధ్వర్యంలో అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవం**





**దెందులూరు ఫిబ్రవరి 21** తెలుగు భాష చాలా గొప్ప భాష అని అన్ని భాషల్లోకెల్లా తెలుగు భాష తీయనైనదని అమ్మ భాష అయిన తెలుగు భాష సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు పైడి చింతపాడు గ్రామానికి చెందిన ముంగర ఉమాదేవి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని తెలియపరుస్తూ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం శుభాకాంక్షలు కొల్లేరు ప్రజలందరికీ ముంగర ఉమాదేవి శుభాకాంక్షలు తెలిపారు

## శ్రీ హనుమత్ కాళీ వరప్రసాద్ శిలా విగ్రహం ఏర్పాటు



**దెందులూరు ఫిబ్రవరి 21** భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలోని శ్రీ కాళీ వన ఆశ్రమం నందు శుక్రవారం శ్రీ హనుమత్ కాళీ వర ప్రసాద్ బాబు గారి శిలా విగ్రహం నంబూరు శ్రీ కాళీ వన ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ శ్రీ యోగిని శ్రీ చంద్ర కాళీ ప్రసాద్ మాతాజీ ప్రతిష్ఠించారు. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు మహా ప్రసాదం, అన్న సమారాధన చేసారు. గుండుగొలను శ్రీ కాళీ వన ఆశ్రమం శాఖ నిర్వాహకులు శ్రీ కుమార స్వామి రాజు . రామబ్రహ్మం, రామకృష్ణ, కొండ. గంగరాజు .చీమల చిన్నారావు పలువురు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వారణాసిలోని కుంభమేళాలో పాల్గొన్న దెందులూరు ప్రజా సేవకుడు డిపిఆర్



**దెందులూరు ఫిబ్రవరి 21** దేశంలోని ప్రజలందరూ కుల మత వర్గ పార్టీలకతీతంగా సుఖ సంతోషాలతో పాడిపంటలతో అందరు చల్లగా ఉండేలా చూడాలని దెందులూరు ప్రజా సేవకుడు ధరణికోటి పోతురాజు డి పి ఆర్ కోరుకున్నారు.వారణాసి కుంభమేళా త్రివేణి సంగమం దర్శనం చేసుకొని ఈరోజు అయోధ్య బాల రాముని దర్శించుకుని ఆయన మాట్లాడుతూ ప్రజలందరినీ చల్లగా దీవించి కాపాడాలని ఆంధ్ర తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి దర్శించుకుంటానికి వచ్చిన భక్తులందరినీ క్షేమంగా తీసుకువెళ్లి తీసుకొస్తున్న డ్రైవర్లు అందరిని వాళ్ల కుటుంబ సభ్యులందరినీ ఆ దేవుడు చల్లగా దీవించు కాపాడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని యూనియన్ డ్రైవర్ల అధ్యక్షుడు ధరణికోట పోతురాజు మీడియకు తెలిపారు

### ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలలో రాష్ట్రస్థాయిలో జిల్లా

# ఆరులోపే ర్యాంకింగ్ కలిగి ఉండాలి

- ◆ ప్రజలకు అందించే సేవలను గడువులోపే అందజేయాలి..అలసత్వం ప్రదర్శించరాదు
- ◆ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఫిబ్రవరి 20 : నవభూమి** ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలలో రాష్ట్రస్థాయిలో అనంతపురం జిల్లా ఆరు లోపే ర్యాంకింగ్ ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులు ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పంచాయతీ రాజ్ సెక్టార్ పై, ఇతర అంశాలపై డిఎల్డిఓలు, డిఎల్పిఓలు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఈఓఆర్డీలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ సెక్టార్ కి సంబంధించి స్వచ్ఛ భారత్ మిషన్, ఓడిఎఫ్ ప్లస్, సాలిడ్ మరియు లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్, అన్నా క్యాంటీన్ లు, తదితర అంశాలపై సమీక్ష చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలకు సంబంధించి డిఎస్ఓ, డిఎంహెచ్ఓ, ఆర్టీసీ, ఎక్సైజ్, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, రెవెన్యూ సేవలు, మున్సిపల్ శాఖ పరిధిలో అందించే కొన్ని సేవలలో జిల్లా వెనుకబడి ఉందని, ఆ సేవలలో జిల్లా రాష్ట్రస్థాయిలో ఆరవ స్థానంలోపే నిలిచేలా అధికారులు ప్రత్యేక వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ కు సంబంధించి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించి వాట్సాప్ సేవల నంబర్ ప్రజలకు తెలియజేయాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ లో 158 సేవలు ఉన్నాయని, ప్రజల కోరిన సేవలను త్వరితగతిన అందించేలా సంబంధిత సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని, జిల్లాస్థాయిలో సంబంధిత అధికారులకు శిక్షణ అందించాలన్నారు. ఏపీపీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షలు, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల కోసం ఆయా శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు.సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న వాటిని ఉపయోగంలో తీసుకురావాలని, ఆయా సెంటర్లలో విద్యుత్తు, నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. విద్యుత్ సౌకర్యం కోసం ఏపీఎస్పీడీసీఎల్ ఏఈలకు, నీటి సరఫరా చేసేందుకోసం ఆర్డబ్ల్యూఎస్ ఏఈలకు సర్క్యులర్ రూపొందించాలని డిపిఓకు సూచించారు. అవసరమైన షెడ్ మిత్రాలను నియమించుకోవాలని, వర్మీ కంపోస్ట్ తయారు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కమ్యూనిటీ సోక్ పిట్లకు సంబంధించి ఇదివరకే మంజూరు ఇచ్చిన వాటిలో చాలా పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పురోగతిలోకి తీసుకురావాలని ఆదేశించారు. వ్యక్తిగత సోక్ పిట్లకు సంబంధించి ప్రతివారం 25 పూర్తి చేయాలని ఆదేశించినా పురోగతి తక్కువగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. సచివాలయంలో ఉద్యోగుల హాజరుకు సంబంధించి రీ సర్వేకి వెళ్లినప్పటికీ సంబంధిత సిబ్బంది బయోమెట్రిక్ వేసిన తర్వాతే వెళ్లాలని ఆదేశించారు. మిస్సింగ్ ఎంప్లాయిస్ %డ% సిటీజన్స్ జియో ట్యాగింగ్ కు సంబంధించి ప్రతి ఫంక్షనరీ రోజుకు 40 చేయాలని సూచించినప్పటికీ తక్కువగా నమోదు అవుతున్నాయని, ఎంప్లాయిస్ దొరకకపోతే నాట్ ట్రేసింగ్ ఆప్షన్ లోకి వెళ్లి నమోదు చేయాలన్నారు. హౌస్ ఇమేజ్ అండ్ ట్యాగింగ్ కు సంబంధించి కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు తెలుపగా, ఇది ప్రజల బాగు కోసం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమం కాబట్టి ప్రజలను ఒప్పించి జియో ట్యాగింగ్ చేయాలన్నారు. అవసరమైతే ఇందుకు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. ఈ సేవలకు సంబంధించి గడువుతీరిన దరఖాస్తులు ఏవీ పెండింగ్ ఉంచడానికి వీలులేదన్నారు. హౌం శాఖకు సంబంధించి పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా ప్రతి ఎంపీడీవో సంబంధిత స్టేషన్ హౌస్ అధికారితో మాట్లాడి పెండింగ్ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. చిల్డ్రన్ వితౌట్ ఆధార్ కి సంబంధించి ఆధార్ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ సేవలకు సంబంధించి పంచాయతీ సెక్రెటరీ మానిటర్ చేసి సర్టిఫికెట్ల మంజూరు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించే సేవలలో అధికారులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదన్నారు.

### ఘనంగా అంతర్జాతీయ

# మాతృభాష దినోత్సవ సభ

**బాపట్ల, ఫిబ్రవరి 21 (నవభూమి)** ఐక్యరాజ్యసమితి 1999 నవంబర్ 17న తన 30వ జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఫిబ్రవరి 21వ తేదీని ప్రపంచ మాతృభాషా దినోత్సవం గా ప్రకటించిందని బాపట్ల జమేదారు పేటలో సాహితీ భారతి ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సభకు అధ్యక్షత వహించిన సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ తెలియజేశారు . ప్రజా కవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ చైనా జపాన్ జర్మనీ తదితర దేశాలలో తమ మాతృభాష లోనే విద్యా బోధన జరుగుతుందన్నారు. అయిననూ ఆయా దేశాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయి అని అన్నారు.సాహితీ భారతి ఉపాధ్యక్షులు మద్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ జనాభాలో 30 శాతం మంది తమ మాతృభాషలో చదవకుండా తల్లి భాషకు దూరమైతే ఆ భాష కాలక్రమంలో మృత భాషగా మారుతుందని యునెస్కో ప్రకటించిందని అన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ ఒకప్పుడు పాకిస్తాన్( పశ్చిమ పాకిస్తాన్) బాంగ్లాదేశ్ (తూర్పు పాకిస్తాన్) రెండూ ఒకే దేశంగా ఉండేవని అన్నారు. అప్పుడు పాకిస్తాన్ ఉర్దూ భాషను జాతీయ భాషగా ప్రకటించింది అని అన్నారు .దీనికి వ్యతిరేకంగా బాంగ్లాదేశ్ (తూర్పు పాకిస్తాన్) లోని ప్రజలు 1952 ఫిబ్రవరి 21న ఢాకా లో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేశారన్నారు. ఈ ఉద్యమాన్ని అణచటానికి పాకిస్తాన్ కాల్పులు జరిపిందన్నారు .ఈ కాల్పులలో సలాం ,బర్కత్ ,రఫీక్ ,జబ్బార్, షఫీ అనేవారు మరణించారన్నారు. దీనికి ప్రతీకగా యునెస్కో ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటించిందని వివరించారు. సాహితీ భారతి సభ్యులు డి శ్యామ్యూల్ మాట్లాడుతూ మాతృభాష అమ్మ పాలంత మధురమైనది పవిత్రమైనది అని రవీంద్రనాథ్ ఠాకూర్ ప్రకటించారని తెలియజేశారు. ఈ సభలో ఏం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొద్దుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ అమ్మ భాష (తెలుగు భాష) దినోత్సవం





**దెందులూరు ఫిబ్రవరి 21** ప్రపంచంలోనే అతి తీయనిది అమ్మ భాష తెలుగు భాష అని తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గోపన్న పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు మాసగిరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గోపన పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అతిధి రిటైర్డ్ డిగ్రీ కాలేజీ తెలుగు అధ్యాపకులు ముంగా జయరాజు. హెచ్ఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఉపాధ్యాయులు విద్యార్థులు ఆధ్వర్యంలో నిర్వహించారు తెలుగు గొప్పతనం అమ్మ భాష యొక్క గొప్పతనాన్ని తెలుగు ఉపాధ్యాయుడు మాసగిరి శ్రీనివాసరావు హెచ్ఎం ఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యా కమిటీ చైర్మన్ యు అనిత . సభ్యులు రాంప్రసాద్. ఉపాధ్యాయులు బి బుల్లియ్య. బి నిర్మల కుమారి. వి లావణ్య. హేబేలు. అరుణ సుభాషిణీ. అలివేలు మంగ తాయారు తదితరులు పాల్గొన్నారు

# దెందులూరు విజయ నగేష్ మరియు బిఆర్ అండి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజీలో తెలుగు భాషా దినోత్సవం

**దెందులూరు ఫిబ్రవరి 21** దెందులూరు లిబి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్లి లో లిఅంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలి నిర్వహించడం జరిగిందని దెందులూరు నర్సింగ్ కాలేజీ కరస్పాండెంట్ సుగిశెట్టి నూకరాజు అన్నారు .కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థిని లిలక్ష్మిలి మాట్లాడుతూ మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష లిమాతృభాషాలి. మాతృభాష సహజంగా వస్తుంది. అప్రయత్నంగా వస్తుంది. మాతృభాషను పరిరక్షించుకోవాలి. ఈ కర్తవ్యాన్ని గుర్తుచేసేందుకు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఏట ఫిబ్రవరి 21వ తేదీన నిర్వహిస్తున్నారు. మాతృభాష కోసం నలుగురు లిబెంగాలీ యువకులు ప్రాణాలులి అర్పించారు. ఈ నేపథ్యంలో లిఐక్యరాజ్యసమితిలి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. మన భాషను రక్షించుకోవడం వల్ల మన జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలము. అదేవిధంగా పరభాషను నేర్చుకోవడం ,విజ్ఞానాన్ని పొందటం తప్పనిసరి. లిభాషని రక్షిద్దాం అమ్మ భాషని బ్రతికిద్దాంలి.భాష గౌరవాన్ని వైభవంగా పల్లకిలో ఊరేగిద్దాంలి. విద్యార్థులు వర్ణమాలతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.





## రైతులకు కష్టం వస్తే

# ఆదుకునే ప్రభుత్వం తమ ప్రభుత్వం

- టమోటా కొనుగోళ్లపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం
- ప్రభుత్వమే రైతుల నుంచి టమోటా కొనుగోలు చేయడం హర్షణీయం
- జిల్లా రైతుల తరుపున సీఎంకు ఎమ్మెల్యే దగ్గుపాటి కృతజ్ఞతలు




**అనంతపురం ఫిబ్రవరి 21 నవభూమి** రైతులకు కష్టం ఉందంటే అన్ని విధాలుగా ఆదుకునే ప్రభుత్వం తమ ప్రభుత్వం అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో టమోటా పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్న తరుణంలో ప్రభుత్వమే పంట కొనుగోలు చేసేందుకు ముందుకొచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో వేలాది మంది రైతులు టమోటా పంట సాగు చేస్తుంటారని ధరలు బాగా ఉన్నప్పుడు ఎంత లాభం వస్తుందో ధరలు లేకపోతే రైతులు కోలుకోలేని విధంగా దెబ్బతింటారన్నారు. ఈ పరిస్థితులను తాను దశాబ్ధకాలంగా చూస్తున్నానని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. గతంలో ప్రభుత్వం మార్కెట్లో ధరలు నియంత్రణ కోసం ప్రయత్నం చేసిన సందర్భాలు చూశామని..కానీ తొలిసారి ప్రభుత్వమే పంటను కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం టమోటా ధరలు పడిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం కిలో 8 రూపాయల చొప్పున కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ పంటను రైతు బజార్లకు తరలించి సామాన్యులకు తక్కువ ధరకే విక్రయించేలా ప్రణాళికలు చేసిందన్నారు. అంతే కాకుండా ధరలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు ఎగుమతి చేసేందుకు కూడా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొన్ని పథకాల ద్వారా టమోటా కొరత ఉన్న ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణా, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో విక్రయించడానికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించినట్టు వివరించారు. దీని వలన రైతులకు కిలో టమోటా సుమారు 10 నుంచి 15 రూపాయల వరకు రైతులకు అందుతోందన్నారు. అంతే కాకుండా టమోటా ప్రాసెసింగ్ యూనిట్లకు కూడా తరలించి రైతులకు గిట్టుబాటు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆలోచన అంతా రైతులకు ఏవిధంగా మేలు చేయాలన్న విధంగానే ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## పెన్నానదిలో ఇసుకను తోడుకునే విషయంలో ఉన్న ఉత్సాహం పేరూరు డ్యాంకు

# నీళ్లు తీసుకురావడంలో సునీత శ్రద్ధ చూపలేదు

- చంద్రబాబు యుగో పక్కన పెట్టాలి. రైతులు వ్యతిరేకించే పరిస్థితి తెచ్చుకోవద్దు
- మైక్రో ఇరిగేషన్ లేదా పిల్లకాలువల నిర్మాణాలు పూర్తయిన తర్వాత లైనింగ్ పనులు చేసుకోండి
- మేము పైసా ఖర్చు లేకుండా వరుసగా మూడేళ్లు పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చాం
- రాప్తాడు వైసిపి నేత మాజీ ఎమ్మెల్యే, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం ఫిబ్రవరి 21 నవభూమి** పెన్నానదిలో ఇసుకను తోడుకునే విషయంలో ఉన్న ఉత్సాహం పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకురావడంలో పరిటాల సునీత శ్రద్ధ చూపించడం లేదు అని వైసిపి నేత,మాజీ ఎమ్మెల్యే,తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హంద్రినీవా కాలువ లైనింగ్ పనులు ఆపాలని పార్టీలకు అతీతంగా రైతులు జంగిల్ క్లియరెన్స్ చేస్తున్న వాహనాలను ఆపుతున్నారు. తగరకుంట,పాతపాళ్యం సర్పంచ్‌లు, కొందరు రైతులు వెళ్లి లైనింగ్ పనులను అడ్డుకున్నారు. వాస్తవాలను ప్రజలముందు ఉంచడంతో మేము సక్సెస్ అయ్యాం. కాలువకు కాంక్రీట్ లైనింగ్ వేస్తే దాదాపు 20 కిలోమీటర్ల దూరం వరకు భూగర్భ జలాలు తగ్గిపోయి పంటలపై తీవ్ర ప్రభావం పడుతుంది. బోర్లు ఎండిపోతాయి. రైతులు వలసలు వెళ్లే పరిస్థితులు వస్తాయని గతంలో అనేకమార్లు విజ్ఞప్తులు చేశాం. కమ్యూనిస్టు పార్టీల సోదరులూ, రైతు సంఘాలు, రైతు కూలీ నాయకులు, టిడిపి,బిజెపి,జనసేప పార్టీల రైతులు కూడా విజ్ఞప్తి చేస్తున్నా. పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పోరాడదాం. హంద్రినివా కాలువ కింద ఉన్న గ్రామాలను రేపటి నుంచి సందర్శిస్తాం. అనుమతుల కోసం కోర్టును ఆశ్రయించాం. ఆరు నూరైనా ప్రభుత్వం లైనింగ్ పనులు చేయాల్సిందేనని పట్టుబట్టి మరీ ఒప్పందాలు కూడా చేసుకుంది. జూన్ నాటికి పనులు పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు. అనంతపురం జిల్లాలోనే దాదాపు 6 లక్షల ఎకరాల వరకు భూగర్భజలాలు పడిపోతాయని చెబుతున్నా అధికారులు, కాంట్రాక్టర్లు ఉత్సాహంగా పనులు చేస్తున్నారు. ఎమ్మెల్యే లకు చిత్తశుద్ధి ఉందా?. శ్రీశైలం డ్యాంలో 80 టిఎంసిల నీళ్లు ఉన్నాయి. రోజూ సగటున ఇరు రాష్ట్రాలు అర టిఎంసి మాత్రమే నీళ్లు డ్రా చేస్తున్నాం. ఈ లెక్కన మరో నాలుగు నెలల వరకు వాడుకోవచ్చు. ఆలోగా మడకశిర బ్రాంచ్ కెనాల్ కింద ఉన్న చెరువులకు ఇవ్వొచ్చు. పేరూరు డ్యాంకు కూడా ఇవ్వొచ్చు%ౌ%మేము ప్రెస్‌మీట్ పెడితే మరుసటి రోజే పరిటాల సునీతమ్మ పేరూరు డ్యాం గేట్లు పీకించి రిపేరీ అంటూ ప్రకటనలు ఇచ్చింది. ఈ ఏడాది ఇవ్వడానికి వీలుకాదని చెబుతోంది. ఇంకా ఐదు నెలలు నీళ్లు వచ్చే అవకాశం ఉన్నా...ఆదిశగా ఆలోచన చేయడం లేదు. పెన్నానదిలో ఇసుకను తోడుకునే విషయంలో ఉన్న ఉత్సాహం పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకురావడంలో సునీత చూపించడం లేదు.తన నియోజవకర్గంలో చెరువులకు నీళ్లివ్వాలని అడగాల్సిన పెద్దమనిషి బాలకృష్ణ నియోజకవర్గాన్ని గాలికొదిలేసి తిరుగుతున్నారు. మంత్రి సవితమ్మ పెనుకొండ నియోజకవర్గంలో చెరువులకు నీళ్లు తెచ్చుకునే విషయం మాట్లాడాలి. ఎంఎస్ రాజు...మీరు కొత్తగా వచ్చారు. మడకశిర నియోజకవర్గంలో అగలి, అమరాపురం డిస్ట్రిబ్యూటరీలు పూర్తి చేసుకోవాలంటే 200 కోట్లు కావాలి. ఆ నిధులు తెచ్చుకుని ఆ కార్యక్రమంపై దృష్టి పెట్టండి. ఆ పనులు ఎప్పుడు చేస్తారని చంద్రబాబును నిలదీయండి. మడకశిర ప్రజలు ఏమి కోరుకుంటున్నారు, మీరేం చేయాలని అనుకున్నారో ప్రజలకు తెలియజేయండి. ఇంకా ఐదు నెలల పాటు శ్రీశైలంలో నీళ్లుంటాయి. ఆ నీళు తెచ్చుకునేలా ఆలోచన చేయమంటే లైనింగ్ పనుల గురించి మాట్లాడుతున్నారు.ఆయకట్టు రైతులకు గుండుసున్న చుట్టి చిత్తూరు జిల్లాకు నీళ్లు తీసుకుపోవాలని చూస్తున్నారు. మా రైతుల నోట్లో దుమ్ము కొట్టి మీరు తీసుకుపోయినా 20 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లిస్తారు. అదే అనంతపురం జిల్లాలో రెండు లక్షల ఎకరాల రైతులు నష్టపోతారు. హంద్రినివా కింద ఉన్న రైతుల హక్కుగా రావాల్సిన నీటికోసం పోరాడుతున్నారు. మీకు ఓట్లు వేసినదానికి రైతుల నోట్లోమట్టి కొడుతున్నారు. లైనింగ్ పనులను అడ్డుకునేందుకు ఎవరు వచ్చినా కలుపుకొని పోరాటాలు చేస్తాం. లైనింగ్ పనులు ఆపేంతవరకు పార్టీలు, కులాలు, మతాలు లేవు. రేపటి నుంచి గ్రామాలు తిరుగుతాం. పెద్దలను కలిసి చర్చిస్తాం. రైతులకు అవగాహన కల్పిస్తాం.

## శ్రీ పెద్దింటి అమ్మవారి జాతం (తీర్థం) వార్షిక మహోత్సవాలు







**దెందులూరు, ఫిబ్రవరి 21 (కైకలూరు)** ఏలూరు జిల్లా కైకలూరు మండలం కొల్లేటికోటలో పెద్దింట్లమ్మ వారి జాతర స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పాఢ్యమి ది.01-3-2025 అనగా శనివారం నుండి ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి ది.13-3-2025 తేదీ అనగా గురువారం వరకు కైకలూరు మండలం, కొల్లేటికోట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పెద్దింట్లమ్మ వారి జాతర తీర్థం వార్షిక మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించబడును అని ఆలయ శ్రీ పెద్దింట్లమ్మ తల్లి ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ అన్నారు. కావున ప్రజలందరూ విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీ అమ్మవారి కృపా కటాక్షములకు పాత్రులు కావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ మరియు ఆలయ సిబ్బంది ఉన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని అన్నారు

## విలువల బడులు బ్రోచర్ ను ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఫిబ్రవరి 21 : నవభూమి** అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విలువల బడులు బ్రోచర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.ఎల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుందుర్పి మండలంలో సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను, విలువల బడుల్లో విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి తీసుకుంటున్న శ్రద్ధను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ప్రజా కళాకారుడు ఎస్కే లెనిన్ బాబు, విలువల బడులకు చేయూతనిస్తున్న మీనాక్షమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు రవికాంత్ రమణ, ఏజిఎస్ రెడ్డి ఫౌండేషన్ అధ్యక్షురాలు ఏజీ ప్రమీలమ్మ, సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

### పంచాయితీరాజ్ వ్యవస్థను

# జగన్ నిర్వీర్యం చేశాడు

- రాజకీయాలకు అతీతంగా వైసీపీ సర్పంచ్‌ల గ్రామాలకూ నిధులు
- ఆంధ్రప్రదేశ్ గ్రామాలను పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చేస్తాం
- రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువలు ప్రారంభం
- వైదెనలో రూ.50 లక్షలతో ముస్లిం కళ్యాణ మండపం









**అద్దంకి, ఫిబ్రవరి 21 (నవభూమి)** పంచాయితీరాజ్ వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశాడని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురువ మండలం, వైదెన గ్రామంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. వైదన గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించబోయే ముస్లిం కళ్యాణ మండపానికి ఆయన శంకుస్థాపన చేశారు. అదే విధంగా రూ.20 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువలను గొట్టిపాటి ప్రారంభించారు. కొందరు దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని గ్రామాలను పట్టణాలకు ధీటుగా తీర్చి దిద్దుతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి గొట్టిపాటి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. శంకుస్థాపన చేసిన ముస్లిం కళ్యాణ మండపాన్ని నాలుగు నెలల్లో నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. అదే విధంగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన హాస్టళ్ల నిర్వహణ విషయంలో వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంభించిందని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంతమాగలూరులో సుమారు 200 మంది విద్యార్థులు ఉన్న హాస్టల్ వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహణ సరిగా లేకపోవడంతో పాముకాటు వలన ఒక విద్యార్థి మృతి చెందాడని గుర్తు చేస్తూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ రూ.50 లక్షలతో కొత్త హాస్టల్ భవనాన్ని నిర్మించామని తెలిపారు. స్థానికంగా కూడా రూ.50 లక్షలతో మంచి హాస్టల్ భవనాన్ని పైనిర్మిస్తామని చెప్పిన మంత్రి గొట్టిపాటి.., ఆ హాస్టల్ లో విద్యార్థులను చేర్పించే బాధ్యత గ్రామస్తులు తీసుకోవాలని తెలిపారు. జాతిపిత గాంధీజీ ఆశయాలకు వ్యతిరేకంగా దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు అన్న మహాత్మా గాంధీ ఆశయాలకు విరుద్ధంగా జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి విషయంలో నిరంకుశంగా వ్యవహరించిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డి. గ్రామాల అభివృద్ధి నిధులను పక్కదారి పట్టించారని ఆరోపించారు. గ్రామ స్వరాజ్య స్థాపనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం గ్రామాలను బలోపేతం చేస్తుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా వైసీపీ సర్పంచ్ లు ఉన్న గ్రామాలకూ నిధులను సమానంగా విడుదల చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని మొత్తం 13,326 గ్రామ పంచాయితీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం రూ.998 కోట్ల నిధులు విడుదల చేసిందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవస్థలను గౌరవించే వ్యక్తి అని ఎన్నికల సమయంలోనే తాము రాజకీయం చేస్తామని., మిగిలిన సమయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని గొట్టిపాటి స్పష్టం చేశారు. సీఎంగా పదవి అనుభవించిన జగన్ భద్రత విషయంలో అనవసర రాద్ధాంతం చేయడం సిగ్గు చేటన్నారు. చిత్తూరు జిల్లాలోనే చంద్రబాబు నాయుడుపై రాళ్ల దాడి చేయించిన ఘన చరిత్ర జగన్ కు ఉందని తెలిపారు. తాము అటువంటి నీతిమాలిన రాజకీయాలు చేయడంల లేదని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. అటువంటి వాటికి కూటమి ప్రభుత్వం దూరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా తాము ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

### అనుమ సముద్రంలో

# సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

**ఆత్మకూరు ఫిబ్రవరి 21 నవభూమి** అనుమసముద్రంపేట మండల పరిధిలోని అనుమసముద్రం పంచాయతీ లో ఆ గ్రామ టిడిపి నాయకులు సుధాకర్ రెడ్డి సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ శుక్రవారం పంచాయతీ పరిధిలోని స్థానిక ఎస్సీ కాలనీ సమీపంలోని ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హాస్పిటల్ బీసీ బార్డర్ వసతిగృహం అనుమసముద్రం గ్రామానికి వెళ్లే రహదారి పై సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. స్వాతంత్రం వచ్చిన ఏడు దశాబ్దాలు గడిచినా ఇంతవరకు ఆ మార్గంలో రోడ్డు నిర్మాణం గుంతల రోడ్డు వర్షం వస్తే బురదమయం గా ఉన్న ఆ రోడ్డు బాగు చేయించాలని అనేక సంవత్సరాలుగా స్థానిక ప్రజలు అధికారులను నాయకులు కోరుతూ వచ్చారు. ఆ రహదారి కి అనుకొని గిరిజన కాలనీ సైతం ఉన్నది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ గ్రామ నాయకులు సుధాకర్ రెడ్డి దృష్టికి స్థానికులు రోడ్డు వేయించాలని ఇబ్బందులు తొలగించాలని కోరిన వెంటనే స్పందించి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి సమస్యను సుధాకర్ రెడ్డి తీసుకువెళ్లారు. దాంతో స్పందించిన మంత్రి సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు దాంతో పనులు చేపట్టిన సుధాకర్ రెడ్డి స్థానిక ఆర్ అండ్ బి రోడ్డు నుంచి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొనుగోడు సర్పంచ్ పద్మయ్య నాయుడు శీను తదితరులు పాల్గొన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానిక వైద్యశాలకు, ఉన్నత పాఠశాలకు, వసతి గృహానికి వెళ్లే విద్యార్థులకు రోగులకు, వైద్యులకు ఉద్యోగులకు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక ప్రజలు తెలిపారు.



# దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం





**దెందులూరు ఫిబ్రవరి 21** అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ సందర్భంగా దెందులూరు మండలం దెందులూరు శ్రీమతి గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు శ్రీ జి మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు పద్మకుమారి, పద్మజా కుమారి, సాయిరాం మాస్టార్ల సమక్షంలో విద్యార్థులకు, పద్యాలు, తాత్పర్యాలు, పొడుపు కథలు, నీతి కథలు వాటిపై పోటీలు జరిపినారు, అలాగే మాతృభాష యందు ప్రతి ఒక్కరూ మక్కువతో చదవాలని, ప్రతివారు మాతృభాషలోనే మాట్లాడాలని, ఇతర భాషలను గౌరవిస్తూ మన భాషను మనం గౌరవించుకోవాలని ప్రధానోపాధ్యాయులు జి మల్లికార్జునరావు సాయిరాం మాస్టారు, జీవి నారాయణ, %జూ% మల్లారెడ్డి, ఉపాధ్యాయులు తెలిపినారు, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ %ఎష్ట్ర% ఆశీర్వాదం, లావణ్య, కళ్యాణి, %ఎ% సుధీర్, విజయానంద్, పద్మ, శైలు కుమారి, లోవరాజు, బాలాజీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా..ప్రతి శుక్రవారం సేవలు



**కర్లపాలెం, ఫిబ్రవరి 21 (నవభూమి)**అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం ఎంవీరాజుపాలెం బంగారురెడ్డిపాలెంకు చెందిన నిరుపేద కుటుంబం కు 10 కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ( ఆర్మీ రిటైర్డ్ ) ,షేక్ ఇబ్రహీం, షేక్ బహదూర్ బాష ,షేక్ ఖాదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

# నాపై వచ్చిన ఆరోపణలు నిరాధారణమైనవి

- నేను వివాదరహితుడిని ...నాకు ఎవరితోనూ శత్రుత్వం లేదు
- ఉమ్మడి జిల్లాలో నాకు పార్టీలో మంచి సత్సంబంధాలు ఉన్నాయి
- కళాశాల భూములను అమ్మి రియల్ ఎస్టేట్ చేయాల్సిన అవసరం లేదు
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- అవి పూర్తిగా కల్పితమే



**అనంతపురం ఫిబ్రవరి 21 నవభూమి** నాపై ఒకటి లేక రెండు ఛానెల్లో నాపై నిరాధారణమైన ఆరోపణలు వచ్చాయి. వాటి నిజ నిజాలను ప్రజలకు,మా నాయకులకు, కార్యకర్తలకు తెలియజేయాల్సిన బాధ్యత నాపై ఉంది.గత 30 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ కోసం క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా రాత్రింబవళ్లు అనేక హొదాల్లో పార్టీ కోసం పని చేశా. పార్టీ అంటే ప్రాణం .చంద్రబాబు నాయుడు అంటే నాకు అత్యంత గౌరవం. కదిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయలేదని నాపై ఆరోపణలు వచ్చాయి .కాబట్టే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ఆరోపణ పూర్తిగా అవాస్తవం. నా 30 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎన్నడూ కూడా తెలుగుదేశం పార్టీకి కానీ, పార్టీ అధిష్ఠానం నిలబెట్టిన అభ్యర్థులకు వ్యతిరేకంగా ఏనాడు పనీ చేయలేదు. భవిష్యత్తులో కూడా చేయను. మరి ముఖ్యంగా కదిరి నియోజకవర్గమే కాదు ఎక్కడ ఏ నియోజకవర్గంలో కూడా పార్టీకి కానీ ,పార్టీ అభ్యర్థులకు కానీ నమ్మక ద్రోహం చేయాలనే ఆలోచన నాకు లేదు. ఉండదు కూడా.తెలుగుదేశం పార్టీ నియామ నిబంధనలను ఉల్లంఘించి పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు ఎన్నడూ చేయలేదు. చేయను కూడా. నా మదిలో కూడా అలాంటి దురాలోచన ఉండదు. తెలుగుదేశం పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల విజయానికే పనిచేశాను. కదిరి టిడిపి అభ్యర్థిని ఓడించాలని ఓ ఛానల్ వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం...అందులో నిజం కాదు.మరి ముఖ్యంగా కదిరి ,ముదిగుబ్బలో కళాశాల ఆస్తులను అమ్మి రియల్ ఎస్టేట్ చేస్తున్నారనే ఆరోపణలు నాపై వచ్చాయి. అవి పూర్తిగా అవాస్తవం.కదిరి ,ముదిగుబ్బలో ఉన్న కళాశాలకు సొంత భవనాలు లేవని ఆరోపణలు చేశారు. నాకు 30 ఏళ్లుగా కదిరి, ముదిగుబ్బలో కళాశాలలు నా స్వంత భూమిలో నడుస్తున్నాయి.ప్రభుత్వ నియామ నిబంధనల ప్రకారం ఆ కళాశాలలకు కావలసిన చాలా భూములు ఉన్నాయి. కళాశాలలకు ఉన్న భూమికన్నా అదనంగా ఉన్న భూములను ఎడ్యుకేషన్ సొసైటీ బైలాస్ ప్రకారం కళాశాల అభివృద్ధి కోసం అమ్మవచ్చు ,కొనవచ్చు.కదిరిలో ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో తన కళాశాలకు ఉన్న భూమి కంటే అదనంగా ఉన్న 1ఎకరా 66 సెట్లు భూమిని మాత్రమే అమ్మాను .ఇంకా మూడు ఎకరాల 64 సెంట్లు భూమి కళాశాల పేరు మీద ఉంది .అంతేకాకుండా కళాశాల కోసం ఇంకా అదనంగా భూమిని కొనడం కూడా జరిగింది.ముదిగుబ్బ లో కూడా రెండు ఎకరాల 60 సెంట్లు అమ్మితే అంతకు సమానమైన భూమి కూడా కళాశాలలకు ఉంది. ఎడ్యుకేషన్ సొసైటీ బైలాస్ ప్రకారం మెజార్టీ సభ్యుల తీర్మానం ప్రకారం కళాశాల అభివృద్ధి కోసం భూమిని అమ్మకం చేయవచ్చు. కళాశాలకు ఉన్న భూమిలో అదనంగా ఉన్న భూమిని మాత్రమే విక్రయించడం జరిగింది. మరి ముఖ్యంగా ఎడ్యుకేషనల్ సొసైటీ బైలాస్ ప్రకారం మెజార్టీ సభ్యుల తీర్మానం మేరకు కళాశాల అభివృద్ధి కోసం అదనంగా ఉన్న భూమిని అమ్ముకోవచ్చు లేదా కొనవచ్చు అనే నిబంధనలు కూడా ఉన్నాయి. ఈ బైలాస్ నిబంధనలను అతిక్రమించి ఎక్కడ భూములు అమ్మకాలు జరగలేదు.ముదిగుబ్బలో నాకు అదనంగా ఉన్న భూమిని మాత్రమే ఇతరులకు అమ్మడం జరిగింది. ఆ భూమిని కొన్న వాళ్లు అనధికార లేఔట్స్ పేరుతో రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారని ఆరోపణలు వచ్చాయి.ప్రభుత్వ నిబంధనలు మేరకు మరియు హైకోర్టు ఉత్తర్వులు మేరకు అనధికార లేఔట్స్ భూములను రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు . అవి భవిష్యత్ లో ఏదైనా నిర్మాణం జరిగే సమయంలో పంచాయతీ లేదా మున్సిపల్ పరిధిలో ఉన్న భూములను ప్రభుత్వ నియమా నిబంధనల మేరకు క్రమబద్ధీకరణకు కోసం ప్రభుత్వానికి తగిన రుసుం తప్పక చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో ఎవరి రాజకీయ ఒత్తిళ్ల తో ఆ భూములను రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సిన అవసరము లేదు.నాకు కదిరి ఎమ్మెల్యే కి విభేదాలు ఉన్నాయని ఆరోపణలు వచ్చాయి . మేమిద్దరం ఒకే పార్టీ సభ్యులం .ఏ చిన్న మనస్పర్థలు, సమస్యలు వచ్చినా ఇద్దరం కుటుంబ సభ్యులా కలిసి ఆ సమస్యను పరిష్కరించుకుంటాం. లేదంటే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ,మా పార్టీ అధిష్టానం నిర్ణయం ప్రకారం కలిసి నడుచుకుంటామే తప్ప ఎలాంటి వర్గాలు విభేదాలు మాకు లేవు. తెలుగుదేశం పార్టీలో అలాంటి వాటికి తావు ఉండదు. మేమంతా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులం. కలసి కట్టుగా పార్టీకి, ప్రజల కోసం పని చేస్తా.నా నియోజకవర్గ ప్రజల కోసం టిడిపి కార్యకర్తల కోసం ప్రాణం ఉన్నంతవరకు పార్టీ కుటుంబ సభ్యుడిగా పార్టీకిపనిచేస్తా . కార్యకర్తలకు సేవ చేస్తా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు.

### ఎమ్మిగనూరు,నుండి కోసిగి పల్లెపాడు మీదుగా

# విద్యార్థుల బస్సు కొనసాగించాలి

- ఇంటర్మీడియట్, పదోవ తరగతి పబ్లిక్ పరీక్షల సమయంలో విద్యార్థులకు రవణ సౌకర్యం కల్పించాలి

**కోసిగి ఫిబ్రవరి21 (నవభూమి)** ఎమ్మిగనూరు నుండి కోసిగి పల్లెపాడు మీదుగా విద్యార్థుల బస్సు కొనసాగించాలని శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు డిపో మేనేజర్ నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు నుండి పల్లెపాడు మీదుగా కోసిగి మండలానికి విద్యార్థుల కోసం విద్యార్థి బస్సు నడిపేవారని కానీ గతం లో రోడ్డు సరిగా లేకపోవడం మార్గం మధ్యలో వంకా పైప్ పగిలి పోవడం తో చింతకుంట పల్లెపాడు మీదుగా వెళ్లాల్సిన బస్సు లను బెలగల్, దొడ్డి, గ్రామాల మీదుగా బస్సులను డిపో అధికారులు మళ్లించారు,తెలిపారు ఇప్పుడు రోడ్డు వేసి సంవత్సరాలు అవుతున్న చింతకుంట పల్లెపాడు గ్రామాల ప్రజలు,విద్యార్థులు, రవాణా సౌకర్యం విషయంలో అధికారులు పట్టించుకోవడం లేదన్నారు, అన్నారు ఇప్పటికైనా ఎమ్మిగనూరు డిపో అధికారులు స్పందించి మార్చ్ 3 తేదీ నుండి ఇంటర్ విద్యార్థులకు అలాగే,10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు స్టార్ట్ అవుతున్నాయని విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉదయం సాయంత్రం విద్యార్థి బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎక్కడికక్కడే బస్సులను అడ్డుకుంటామని హెచ్చరించారు స్పందించిన డిపో మేనేజర్ నాయక్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి పాఠశాల,కళాశాలకు వెళ్లడానికి, అలాగే పరీక్షల సమయంలో ఇబ్బంది రాకుండా బస్సు సౌకర్యం కల్పించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏమిగనూర్ టౌన్ నాయకులు విష్ణు,వీరేష్, వీరేంద్ర,తదితరులు పాల్గొన్నారు



## దివంగత మంత్రి గౌతమ్ రెడ్డికి ఘనంగా నివాళులు

### పెద్ద ఎత్తున తరలి వచ్చిన వైసీపీ నాయకులు



**ఆత్మకూరు ఫిబ్రవరి 21 నవభూమి** దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి తృతీయ వర్ధంతి వేడుకలు ఆత్మకూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణం స్థానిక మేకపాటి గౌతమ్ రెడ్డి మెమోరియల్ మున్సిపల్ బస్టాండ్ సెంటర్లోని మేకపాటి గౌతమ్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య మాట్లాడుతూ గౌతమ్ రెడ్డి ఎమ్మెల్యేగా మంత్రిగా ఆత్మకూరు నియోజకవర్గానికి రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఆయన లేని లోటు పూడ్చలేనిది అన్నారు. ఆయన సోదరుడు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి అన్న అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. ఆత్మకూరులో మేకపాటి గౌతంరెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశారని ప్రజల మనసుల్లో స్థిరస్థాయిగా నిలిచారని కొనియాడారుపై కార్యక్రమంలో... పట్టణ అధ్యక్షులు నాగులపాటి ప్రతాప్ రెడ్డి , సీనియర్ నాయకులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి , యువ నాయకుడు నోటి వినయ్ కుమార్ రెడ్డి , పట్టణ పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కళాసీలకు ఈ శ్రమ కార్డు నమోదు

**మాడుగుల ఫిబ్రవరి 21 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక మోద కొండమ్మ అమ్మవారి పాదాల వద్ద శ్రీ మోద మాంబా కళాసి యూనియన్ అధ్యక్షుడు పైడి నాయుడు సెక్రటరీ అప్పారావు ఆధ్వర్యం లో శుక్రవారం మాడుగుల సచివాలయం సిబ్బంది ఈ శ్రమ కార్డు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో స్థానిక కళాసి యూనియన్ నుంచి 50 మంది సభ్యులు ఈ శ్రమ కార్డు నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని జడ్పీ సీఈఓ పి.నారాయణ మూర్తి , ఎంపిడిఓ కె.అప్పారావు పరిశీలించి సూచనలు చేశారు.కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఉచితంగా అందిస్తున్న ఈ శ్రమ కార్డు నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రోబ్బా మహేష్ , సచివాలయం సిబ్బంది , కళాసీలు , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.







### రైతులకు అన్ని రకాలుగా మేలు చేయాలనే లక్ష్యంతో

# అధికారులు పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు



**బాపట్ల - నవభూమి :** రైతుల రిజిస్ట్రేషన్, యూరియా అమ్మకాలు, ఈ పంట,ఈ కేవైసీ మరియు లోన్ల మంజూరు పై కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో మండలాల వారి వివరాలపై ఆరా తీశారు. పీఎం కిసాన్ లో ఉన్నటువంటి డేటా వెబ్ ల్యాండ్ లో వచ్చిన డేటా కచ్చితంగా ఉందా లేదా సరిచూసుకొని వాటికి ఆమోదం తెలపాలని మండల తహశీల్దార్లు ను కలెక్టర్ ఆదేశించారు. వీఆర్వో, తహశీల్దార్ లాగిన్ ను తనిఖీ చేసి వాటిని వెంటనే ఆమోదించాలని మండల రెవెన్యూ అధికారులను వీక్షణ సమావేశం ద్వారా ఆయన ఆదేశించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి అదనపు ధరలతో అక్రమ విక్రయాలు చేస్తున్న షాపు యజమానులపై అధికారులు తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. బయట మార్కెట్లో వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఫిర్యాదులపై తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని ఆదేశించారు. 40 కేజీల యూరియా బస్తా ధర రూ.256.50 లను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆ ధరకు మించి విక్రయాలు చేస్తే సదరు వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. అన్ని మండలాలలో యుద్ధ ప్రాతిపదికన తనిఖీలు చేసి నివేదిక తయారు చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పంట రిజిస్ట్రేషన్ విషయంపై ఆరా తీశారు. తక్కువ రిజిస్ట్రేషన్ చేయబడిన సంబంధిత మండల అగ్రికల్చర్ అధికారులతో వీక్షణ సమావేశం ద్వారా కారణములను ఆయన అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సిసిఆర్సి కార్డుల మంజూరులో ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని, లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకోబడతాయని ఆయన ఆదేశించారు. రైతులకు రుణాల మంజూరు విషయంలో ఎంఏఓ లను శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహించాలన్నారు. తీసుకున్న లోన్లను తిరిగి చెల్లించే విధంగా, రుణాల వలన కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు లోన్లు మంజూరు విషయంలో బ్యాంకర్లకు భరోసా కల్పించాలని మండల వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా వ్యవసాయ అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

## ఇది ఒక ప్రేరణాత్మక హృదయస్పందన విజయ గాధ



**అనంతపురం ఫిబ్రవరి 21 నవభూమి** రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ద్వారా జన్మతహ హృదయ సంబంధిత సమస్యలను త్వరగా గుర్తించి చికిత్స చేయించుకోవడం ఎంత ముఖ్యమో ఇది నిరూపిస్తుంది.మజ్జిగ సుమ (13 ఏళ్ల బాలిక, కబడ్డీ క్రీడాకారిణి) కి, జల్లేపల్లి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన పాఠశాల ఆరోగ్య పరిశీలనలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడేరు వైద్యాధికారి జన్మతహ హృదయ సమస్య ఉండొచ్చని అనుమానించి అనంతపురం కి రిఫర్ చేశారు.తదుపరి 13-02-2025 తారీఖున ఆమె డి ఈ ఐ సీ కి వెళ్లగా అక్కడ పరీక్షించిన తరువాత ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి పంపి 2%ణ% ఎకో పరీక్ష అనంతరం 1.8సీ ఎం ఎ య డి గా నిర్ధారణ అయ్యింది. ఈ విషయాన్ని తెలుసుకున్న తల్లి చాలా ఆందోళన చెందినది, తన కుమార్తె ఎంతో ఆరోగ్యంగా ఏ సమస్య లేకుండా కబడ్డీ ఆడుతూ ఉండేదని చెప్పి బాధపడింది.అందుకు వైద్యులు తల్లికి భరోసా ఇచ్చి, ఈ సమస్యను సాధారణమైన "డివైస్ క్లోజర్"శస్త్ర చికిత్స ద్వారా సులభంగా పరిష్కరించవచ్చని వివరించారు.అనంతపురం లోని "కిమ్స్ సవీరా ఆసుపత్రి "లో పిల్లల హృదయ నిపుణులు పరీక్షించి, 20-02-2025 న లో ఎన్ టి ఆర్ వైద్య సేవా పథకం ద్వారా 2.3సీ ఎం ఏ ఎస్ డి డివైస్ క్లోజర్ సర్జరీ విజయవంతంగా నిర్వహించారు. బాలిక సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నదని తెలుసుకొని తల్లిదండ్రులు చాలా ఆనందంగా ఉన్నారు.ఈ విజయకథ ద్వారా పాఠశాల ఆరోగ్య పరీక్షలు చిన్నారుల ప్రాణాలను కాపాడుతాయి అని నిరూపితం అయ్యింది. ప్రభుత్వ ఆరోగ్య పథకాలు ఎలా పనిచేస్తున్నాయో ఎన్ టి ఆర్ వైద్య సేవా పథకం ద్వారా ఖర్చుల భయం లేకుండా పూర్తి ఉచితంగా చిన్నారి అత్యాధునిక చికిత్స పొందగలిగింది.కుటుంబానికి మానసిక, ఆర్థిక భరోసా కల్పిస్తున్న డి ఇ ఐ సీ,రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం ద్వారా, ప్రభుత్వం అందించిన సహాయం ద్వారా తల్లిదండ్రులకు పూర్తి మద్దతు లభించినట్లయింది.జిల్లా త్వరిత చికిత్స కేంద్రం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమిష్టి కృషి ద్వారా అనేక మంది పిల్లల జీవితాల్లో మార్పు వస్తోందని కుమారి సుమ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని, ఆమె క్రీడా జీవితంలో గొప్ప విజయాలు సాధించాలని ఆశిస్తున్నామని రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం అధికారి డాక్టర్ జి నారాయణస్వామి మేనేజర్ రజిత మరియు మెడికో సోషల్ వర్కర్ రాజేశ్వరి కిమ్స్ సవేరా ఆసుపత్రిని సందర్శించి అమ్మాయిని పరామర్శించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే కుటుంబంలో కుమారి సుమ తమ్ముడు శ్యాం కుమార్ 12 సంవత్సరముల అబ్బాయి కూడా ఇదే డి ఈ ఐసి ద్వారా రెండు కాళ్లకు బైలేటరల్ హాం స్ట్రింగ్స్ స్పాజం వ్యాధికి పూర్తి ఉచితంగా అడ్డక్టర్ తెనాటమీ శస్త్ర చికిత్స చేయించగా ఆ అబ్బాయి పూర్తి కోలుకొని తను స్వయంగా నడవగలుగుతున్నాడని ప్రోగ్రామ్ ఆఫీసర్ తెలియజేస్తున్నారు.

## ప్రభుత్వం ద్వారా టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం



**అనంతపురం ఫిబ్రవరి 21 నవభూమి** టమోటా పంట రైతులకు ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ప్రస్తుతం టమోటా కు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారని అలాంటి రైతాంగాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రైతుల నుంచి కిలో 8 రూపాయలతో సేకరించి రాష్ట్రంలోని రైతు బజార్లకు సరఫరా చేసే విధంగా నిర్ణయం తీసుకుందని తెలిపారు . ఈ విషయంపై అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని ,రైతులు ఎవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. టమోటా రైతులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు గారికి రైతుల తరఫున పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పంచాయితీ , సచివాలయం సిబ్బంది పని తీరు మెరుగుపడాలి

**జెడ్పీ సీఈవో పి. నారాయణ మూర్తి**



**మాడుగుల ఫిబ్రవరి 21 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం గ్రామ పంచాయతీ,సచివాలయం సిబ్బంది పని తీరు పై విశాఖ జిల్లా పరిషత్ సీఈఓ పి.నారాయణ మూర్తి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సచివాలయం సిబ్బంది పని మరింత మెరుగు పరచుకోవాలని సూచించారు.అనంతరం వివిధ రకాల సర్వేలు వాటి ప్రస్తుత పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.సీఈఓ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి మాడుగుల కు ఆయన వచ్చారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ కె.అప్పారావు గ్రామ పంచాయితీ , సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 22న పుట్టపర్తిలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజా ఫిర్యాదుల స్వీకరణ



**అనంతపురం ఫిబ్రవరి 21 నవభూమి** పుట్టపర్తి నియోజకవర్గం లోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పుట్టపర్తి బుక్కపట్నం కొత్తచెరువు పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఈ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుట్టపర్తి లో ఎమ్మెల్యే నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎమ్మెల్యే కోరారు.

# కోసిగిలో అనుమానస్పదంగా మృతి చెందిన వ్యక్తి బేలగల్లు వాసి



**కోసిగి.ఫిబ్రవరి21(నవభూమి)** మండల కేంద్రమైన కోసిగిలోని రైల్వే గేటు సమీపంలో గురువారం అనుమానాస్పదంగా చనిపోయిన వ్యక్తి దొడ్డి, బేలగల్లు గ్రామానికి చెందిన వ్యక్తి అని అతని పేరు బోయ తిమ్మయ్య అని రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం మెసేజ్ పెట్టడం జరిగిందని మేసేజ్ ద్వారా విషం తెలుసుకున్న మృతుని బంధువులు స్పందించి రైల్వే పోలీస్ స్టేషన్ కు వచ్చి వివారాలు తెలిపినట్లు వారు తెలిపారు.మృతుని పేరు బోయ తిమ్మయ్య వయస్సు( 65) తండ్రి లేట్ నరసన్న దొడ్డి బెలగల్ గ్రామం కోసిగి మండలము అని ఇతనికి ఇద్దరు కొడుకులు ఒక కూతురు సంతానం,ఉండగా ముగ్గురూ మూగ పిల్లలో, ఒక కొడుకు చనిపోనాదని, ఉన్న ఒక్క కొడుకు కూతురు మూగ వాళ్లు, బయటకు రాని పరిస్థితిఅని, భార్య బుడ్డ లు అమ్మి జీవనం, సదరు తిమ్మయ్య 10 సం ల నుండి మతిస్థిమి తం లేక ఎక్కడంటే అక్కడ తిరుగుతూ రైలు పట్టాలు దాటే సమయంలో జారి కిందపడి చనిపోయినట్లు తెలిసినది పోస్ట్ మార్టం చేయి మృతదేహాన్ని బంధువులకు అప్పగించి నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెరగాలి

**బాపట్ల - నవభూమి:** ప్రభుత్వ సేవలన్నింటిలో బాపట్ల జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. పారదర్శక పాలన అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఐ వి ఆర్ ఎస్, వాట్సాప్, క్యూఆర్ కోడ్ విధానంలో ఆర్ టి జి ఎస్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. ప్రజల సంతృప్తి స్థాయి నమోదు ఆధారంగా జిల్లాకు, అలాగే ఆయా ప్రభుత్వ శాఖలకు గ్రేడ్ లు ప్రకటిస్తుందన్నారు. క్రమశిక్షణ, వినయంతో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించాల్సి ఉందన్నారు. ఉద్యమ స్ఫూర్తితో గ్రేడ్ విధానానికి తగినట్లుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాల్సి ఉందని ఆయన పలు సూచనలు చేశారు. పింఛన్ పంపిణీ, అన్న క్యాంటీన్ లు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలు, మహిళల సంరక్షణపై ప్రజాభిప్రాయ సేకరణ మొదలుకానందని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. పోలీసుల సేవలు, రెవిన్యూ, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్, వైద్య సేవలు, పురపాలక సేవలలో పన్నులు, ఇసుక విక్రయాలు, నిత్యవసర సరుకుల పంపిణీ, దీపం-2 పథకం అమలు తీరు తదితరమైన సేవలపై ప్రజాభిప్రాయ సేకరణకు ఐ వి ఆర్ ఎస్, వాట్సాప్, క్యూఆర్ కోడ్ విధానం అమలవుతుందన్నారు. ప్రభుత్వ సేవలు పొందగోరే వారు ఎవరైనా తమ మొబైల్ ఫోన్ నుంచి ఫిర్యాదులు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ సూచికలను పరిగణనలోకి తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వైద్య సేవల్లో




బాపట్ల జిల్లా 13వ ర్యాంకులో ఉండగా అన్నా క్యాంటీన్ నిర్వహణలో 13వ ర్యాంక్, దీపం-2 లో మూడో ర్యాంక్, చెత్త సంపద కేంద్రాల నిర్వహణలో 15వ ర్యాంక్ లో ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నందున అధికారులు శ్రద్ధతో పనిచేయాలని మార్గదర్శనం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం బ్రాంచ్ పోస్ట్ ఆఫీసు మాస్టర్ తిరుపాల్ నాయక్‌ను

# అరెస్టు చేసిన కాశినాయన పోలీసు సిబ్బంది

**కాశినాయన ఫిబ్రవరి 21 (నవభూమి)** శ్రీ అవధూత కాశినాయన మండల పరిధిలో గల నరసాపురం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నందు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ (%బీపీవీ%) గా విధులు నిర్వహిస్తూ ఉండిన బుక్కే తిరుపాల్ నాయక్, తండ్రి చందే నాయక్, పందికుంట %బా% కాలనీ (బత్తినవాండ్ల పల్లి సుగాలి తాండ్ర) గ్రామము, గాలివీడు మండలం, అన్నమయ్య జిల్లా. అను అతను గత 14 సంవత్సరములు గా నరసాపురం పోస్ట్ మాస్టర్ గా పని చేస్తూ పోస్ట్ ఆఫీస్ పరిధిలోకి వచ్చే 7 గ్రామాల ప్రజలతో పరిచయాలు కలిగి ఉండి, పోస్ట్ ఆఫీస్ నందు ఖాతాదారులు వారి పోస్టల్ ఖాతాల కోసం అతని వద్ద కట్టే డబ్బులను వారి ఖాతాలలో కట్టకుండా అతని అవసరాలకు వాడుకుంటూ ఉండినాడు. ఆఫీస్ నుండి సబ్ పోస్ట్ ఆఫీస్ కలసపాడు కు వెళ్ళే డైలీ అకౌంట్స్ వెళ్ళక పోవడం తో కలసపాడు సబ్ పోస్ట్ మాస్టర్ రాంకుమార్ వారి పోస్టల్ అధికారులకు తెలపగా అప్పటినుండి నరసాపురం %బీపీవీ% తిరుపాల్ నాయక్ పోస్ట్ ఆఫీస్ వెళ్ళలేదు. తరువాత నరసాపురం స్వగ్రామానికి చెందిన నున్న విజయలక్ష్మి తన భర్త %=ఐ% క్లోజ్ చేసిన డబ్బులు మరియు తన కూతురి సుకన్య సమృద్ధి యోజన (%బూూ%) ఖాతా కోసం డబ్బులను మొత్తంగా రూ , 2,90,000/e వరకు డబ్బుల వరకు వాడుకొని తనని నమ్మించి మోసం చేసినాడని 28.09.2024 వ తేది నున్న విజయలక్ష్మి %బూ% కాశినాయన పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ ఐ పి. హనుమంతు ఆధ్వర్యంలో 55 మంది సాక్షులను విచారణ చేయడం జరిగినది. 55 మంది సాక్షులకు ముద్దాయి తిరుపాల్ నాయక్ సుమారుగా రూ , 22,67,469/- రూపాయలు నమ్మించి




మోసం చేసినాడని ప్రధమంగా తేలినది. శుక్రవారం 21 తేది ఉదయం ముద్దాయి నరసాపురం క్రాస్ రోడ్డు, ఓబులాపురం గ్రామం వద్ద ఉండగా కొందరు తెలిపిన విశ్వసనీయ సమాచారం మేరకు తనకు మేరకు కాశినాయన ఎస్ ఐ %ౠ%, హనుమంతు బుక్కే తిరుపాల్ నాయక్ ను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్ట్ కు పంపడమైనది.

# కుక్కలను నియంత్రించాలి

◆ **ఎగువ రామాపురం పంచాయితీ సెక్రటరీకి వినతిపత్రం అందజేస్తున్న గ్రామప్రజలు**

**కాశినాయన ఫిబ్రవరి 21 (నవభూమి)** మండలంలోని ఎగువ రామాపురం గ్రామంలో కుక్కలను ఎక్కువ అయ్యాని గ్రామ పంచాయితీ అధికారులు నియంత్రించాలని గ్రామస్తులు శు క్రవారం పంచాయితీ కార్యాలయం లో పంచాయితీ సెక్రటరీ హరిబాబు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామములో కుక్కలు అత్యధికంగా ఉన్నాయి .చిన్న పిల్లలు , ఇంట్లో నుంచి బయటకు రావాలన్న , స్కూల్ వెళ్ళనన్న విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ మధ్య కాలంలో సుమారు 20మందికి పైగా కుక్క కాటుకు గురైయ్యారు అని గ్రామస్తులు తెలిపారు. గురువారం ఇద్దరు చిన్నారులపై కుక్క దాడి చేసిన చిన్నారులను కలస పాడు మండల ఆరోగ్యం కేంద్రం విద్య సిబ్బంది వారు వచ్చి విద్యార్థి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయం పై మండల విద్య అధికారి డా , శైలజ ను వివరణ కోరగా వారు మాట్లాడుతూ మండలంలో అత్యధికంగా ఎగువ రామాపురం , తెల్లపాడు నుంచి అధిక సంఖ్యలో కుక్కకాటు కేసులు వస్తున్నాయన్నారు. తమ దగ్గర కుక్క కాటు వ్యాక్సిన్ ఎలాంటి కొరత లేదన్నారు. విద్యార్థులు , స్థానికులు కుక్కలతో జాగ్రత్తగా ఉండాలన్నారు.



నవభూమి



## ఏపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడుగా చల్లావరుణ్ ఎన్నికపై హర్షం





**కోసిగి ఫిబ్రవరి 21(నవభూమి)** ఏపీ ఓబిసి జిల్లా అధ్యక్షుడిగా చల్లా వరుణ్ ని ఎన్నిక చేయడంపై కోసిగి మండల బిసి సంఘము నాయకులు అనుమేష్, రమేష్, సత్య, మునిస్వామి, ఉసెని, మధు,రఘు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కర్నూలు జిల్లా అధ్యక్షులుగా చల్లా వరుణ్ ని నియమించడం ఆనందకర విషయం అన్నారు.. రానున్న రోజుల్లో బీసీల సంక్షేమం కోసం జిల్లా అధ్యక్షులు చల్లా వరుణ్ తో కలిసి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పల్లెపాడు హై స్కూల్లో మాతృభాష దినోత్సవ వేడుకలు

**కోసిగి.ఫిబ్రవరి21 (నవభూమి )**కోసిగి మండలం పరిధిలోని పల్లెపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు దస్తగిరి భాష వారి ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవ వేడుకలు శుక్రవారంనాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు శ్రీమ తి నెల్లూరు వెంకట లక్ష్మీ మాట్లాడుతూ తల్లిదండ్రుల నుంచి సహజంగా అలవడిన భాష మాతృభాష అని,నేడు ఆ అమ్మ భాషకు ఆయుష్షు తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల సెక్రటరీ రామమూర్తి పరభాషా ను నేర్చుకోవాలంటే మాతృభాష అవసరం వుందని, దీని అభివృద్ధి ప్రాథమిక విద్య తో మొదలవుతుందన్నారు. విద్యార్థులకు పద్య పోటీలు, ఆంగ్ల పదం వాడకుండా ఉపన్యించడం, తెలుగు టంగ్ ట్విస్టర్స్ వంటి వివిధ కృత్యాల లో పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్ బాబు,ఆనంద్, వేణుగోపాల్,శాంతన్న, నాగేంద్ర ప్రసాద్, వేణు గోపాల్, నాగరాజు, ధనుంజయ్, వెంకటేష్,వీరేష్ లు పాల్గొన్నారు.



# సైబర్ నేరగాళ్లు అరెస్ట్

- దేశవ్యాప్తంగా ముఠాపై 213 పిర్యాదులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- రూ.4 కోట్ల మేర దేశవ్యాప్తంగా మోసం చేసిన సైబర్ ముఠా
- జిల్లా ఎస్పీ తుషార్‌డూడి
- తాజాగా రూ.1.64 లక్షలు ప్రభుత్వ పథకాలు ఆశచూపి మోసం చేస్తూ పట్టుబడిన వైనం



**బాపట్ల - నవభూమి:** ప్రభుత్వ పథకాల పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఫోటో డీపీగా పెట్టుకుని సైబర్ నేరాలకు పాల్పడుతన్న ముఠా సభ్యులు బాపట్ల జిల్లా పోలీసులు చాకచక్యంగా పట్టుకుని కటాకటాలకు వెనక్కి పంపారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్‌డూడి శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చీరాల రెండు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జనని సురక్ష యోజన పథకం పేరుతో ఆనంద్‌పేటకు చెందిన మహిళలకు కాల్ చేసి మోసం చేశారంటూ పిర్యాదు అందింది. చీరాల ఆనంద పేటకు చెందిన ఫిర్యాదికి సైబర్ మోసగాళ్ళ కాల్ చేసి తనకు తాను ఆరోగ్య శాఖ ప్రతినిధిగా అంటూ పాలిచ్చే తల్లుల కోసం ముఖ్యమంత్రి జనని సురక్ష పథకం కింద రూ. 70 లక్షలు కేటాయించారని నమ్మించాడు. కాల్ చేసిన వ్యక్తి ఫిర్యాది పరిధిలోని వ్యక్తుల ఫోన్ నంబర్లను తీసుకొని వ్యక్తులను సంప్రదించి మాయమాటలతో ప్రలోభ పెట్టి ఫోన్‌పే ద్వారా డబ్బు బదిలీ చేయమని వారిని ఒప్పించాడు. దీంతో మొత్తం ముగ్గురు బాధితుల నుండి రూ.1,64,724 లక్షల నగదును మోసపూరితంగా బదిలీ చేయించుకున్నాడని పిర్యాదు చేశారు. ముద్దాయిలు ఒక ముఠాగా ఏర్పడి ఆన్ లైన్‌లో ప్రభుత్వం ద్వారా వస్తున్న ప్రకటనలను గమనించి వాటి సారాంశం తెలుసుకొని దానికి సంబంధించిన ఉద్యోగస్తులకు ఫోన్లు చేసి ఆ ప్రకటనకు సంబంధించిన అధికారులమని వారిని నమ్మబలికి, ప్రభుత్వం నుండి నగదు బదిలీ చేస్తామని వారి ఫోన్ పే అకౌంట్‌లోని యూపీఐ ఐడి ని తెలుసుకొని యూపీఐ ఐడిని సైబర్ నేరస్తులు బ్లింకింట్ అనే ఆన్లైన్ డెలివరీ అప్లికేషన్ ద్వారా అనేక రకాలైన వస్తువులను కొని వాటి రుసుమును బాధితుల అకౌంట్ నుండి బదిలీ అయ్యేలాగా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. బ్లింకిట్ యాప్ ద్వారా కొనుగోలు చేసిన వస్తువులను రకరకాల అడ్రస్‌లకు పెట్టి , వాటిని సేకరించి తక్కువ ధరకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటారు. సైబర్ నేరగాళ్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోను వాట్స్ యాప్ ప్రొఫైల్ పిక్చర్‌గా పెట్టుకొని ప్రభుత్వ పథకాల్లో భాగంగా జనని సురక్ష యోజన పథకం ద్వారా బాలింతలకు డబ్బులు బదిలీ చేస్తామని చెప్పి చీరాల రెండవ పట్టణ పరిధిలోని అంగన్వాడీ టీచర్లను, బాలింతలను మోసం చేసి వారి అకౌంట్లో ఉన్న ఒక రూ. 1,64,724 బ్లింకిట్ ఖాతాల్లోకి మళ్లించుకున్నారు. ఈ నేపథ్యంలో కేసును సవాల్‌గా తీసుకున్న ఎస్పీ తుషార్‌డూడి వరుసగా జరుగుతున్న సైబర్ నేరాలను దృష్టిలో ఉంచుకొని చీరాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కేసు చేదనకు బాపట్ల ఐటి కోర్ ఎస్.ఐ షేక్.నాయుబ్ రసూల్ ఆధ్వర్యంలోని టెక్నికల్ బృందం ఇచ్చిన సమాచారం మేరకు చీరాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.నాగభూషణం నేతృత్వంలో ఒక బృందంను ఢల్లీకి పంపించారు. ఢల్లీ కి వెళ్ళిన బృందం నేరగాడు జతిన్ ను పట్టుకుని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి ఒక ఫోన్ ను సీజ్ చేసి ఈ కేసుతో సంబంధం ఉన్నా మిగిలిన అనుమానితుల వివరాలను సేకరించారు. ఈ కేసులో ముద్దాయిల వద్ద నుండి రూ. 1,90,000 లక్షల నగదు, 3 సెల్ ఫోన్లను 15 సిమ్‌కార్డులు, 2 ఏటీఎం లు , 4 బ్యాంక్ ఖాతా పుస్తకాలను దర్యాప్తులో బాగంగా మధ్యవర్తుల సమక్షంలో సీజ్ చేశామని తెలిపారు. వీరిపై దేశంలో 6 రాష్ట్రాలోని పలుపోలీస్ స్టేషన్‌లలో 94 సైబర్ ఫిర్యాదులు నమోదు అయినట్లు, వీరు లక్షల రూపాయల మోసానికి పాల్పడినట్లు గుర్తించినట్లు తెలిపారు. బాధితులకు 5 ఫోన్ నంబర్‌లను ఉపయోగించి సైబర్ నేరస్థుల నుండి కాల్స్ వచ్చాయి. సమన్వయ పోర్టల్‌లో శోధించగా అనుమానితులపై 36 ఫిర్యాదులు కనిపించాయి, మొత్తం రూ. 16,02,403 నగదు దోచుకున్నారు. నిందితులు ఢల్లీలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి వారి సైబర్ క్రైమ్ కార్యకలాపాలను నిర్వహించారు. కాల్ డేటా విశ్లేషించగా ఈ ఫోన్ నంబర్‌లకు అనుసంధానించబడిన 7 ఐఎమ్ఈఐ నంబర్‌లను గుర్తించారు. లోతైన దర్యాప్తులో నేరస్థులు 96 సిమ్ కార్డులను ఉపయోగించినట్లు వెల్లడైంది. నిందితులు మొత్తం 96 సిమ్ కార్డులను ఉపయోగించి 132 మందిని మోసం చేశారు (ఆంధ్రప్రదేశ్‌లో - 107, తెలంగాణ - 12 ఉత్తర ప్రదేశ్ - 3, రాజస్థాన్ -7 జార్కాండ్ - 3 మొత్తం రూ. 66,00,000 లక్షలు మోసగించడం జరిగింది. సమన్వయ పోర్టల్ పరిశీలించగా రాజస్థాన్ లో (7), ఉత్తర ప్రదేశ్ లో (3), మరియు జార్కండ్ లో (2) మొత్తం 12 ఐటీ కేసులలో నిందితుడి మొబైల్ నంబర్ లింక్ చేయబడిరదన్నారు. నిందితులు గతంలో పోరుమామిళ్ల, కడప టౌన్‌లలో సైబర్ మోసం కేసులలో జనవరి 2023లో ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినప్పుడు, పోలీసులు అనేక బ్యాంకు ఖాతాలు మరియు సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. సమన్వయ పోర్టల్ శోధనలో 20 రాష్ట్రాలు 4 కేంద్రపాలిత ప్రాంతాలలో వీరి పై మొత్తం 213 కేసులు నమోదయ్యాయి, సుమారు రూ. 4 కోట్లు మోసం చేశారని తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రజలని ఉద్దేశించి మాట్లాడుతూ అపరిచితులను నమ్మి మోసపోవద్దని, సైబర్ నేరస్తులు రక రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని, ఇటువంటి మోసాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా నిత్యం పోలీస్ శాఖ ద్వారా అనేక రకాల అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ పథకాల పేరుతొ మీకు కాల్ చేస్తే సంబంధిత అధికారులను సంప్రదించాలని, దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. అపరచిత లింక్‌లను క్లిక్ చెయ్యవద్దని తెలిపారు. సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930 కు కాల్ చేసి తెలపాలని, సహాయం చేసేందుకు బాపట్ల జిల్లా టెక్నికల్ బృందం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటారని జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం కేసు దర్యాప్తులో, ఛేదనలో విశేష కృషి చేసిన చీరాల 2 టౌన్ సిఐ బి. నాగభూషణం, ఆర్.ఐ టి. శ్రీకాంత్, ఐ.టి కోర్ టెక్నికల్ టీం ఎస్.ఐ షేక్. నయాబ్ రసూల్, చీరాల 2 టౌన్ ఎస్.ఐ నాగశ్రీను, ఐ.టి కోర్ టెక్నికల్ టీం కానిస్టేబుళ్లు డి. సురేష్, కె. రాము, మహిళా కానిస్టేబుళ్లు ఐ. కీర్తి, డి. తబితలను జిల్లా ఎస్పీ అభినందించి, క్యాష్ రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ మోయిన్, చీరాల 2 టౌన్ సిఐ బి. నాగభూషణం, ఆర్.ఐ టి. శ్రీకాంత్, ఐ.టి కోర్ టెక్నికల్ టీం ఎస్.ఐ షేక్. నయాబ్ రసూల్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.









# రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక వసతులు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

### రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ



**అమరావతి, ఫిబ్రవరి 21 (నవభూమి)** ఈరోజు రాష్ట్ర సచివాలయం (అమరావతి) నందు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ, రాష్ట్ర మైనారిటీ న్యాయ శాఖ మంత్రి %చీవీణ% ఫరూక్ ను కలిసి పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చెయ్యాలని, టిడిపి ప్రభుత్వ హయాంలో అన్ని మసీదులకు మరమ్మత్తుల కొరకు ప్రతి ఏటా ఇచ్చే 25000/- రూపాయలు మంజూరు చెయ్యాలని, శిక్ష అనుభవిస్తున్న ముస్లిం ఖైదీలకు సహారీ, ఇఫ్తార్ ఏర్పాటు కొరకు జైళ్ల శాఖకు ఆదేశించాలని, ప్రభుత్వం తరపున రంజాన్ ఉత్సవాలు (జష్నే రంజాన్) నిర్వహించాలని అలాగే రానున్న బడ్జెట్ లో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేకంగా 3296 కోట్లు మంజూరు చెయ్యాలని విన్నవించటం జరిగింది.పై అంశాలపై సానుకూలంగా స్పందించిన మంత్రి కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సానుకూలంగా స్పందిస్తూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉలేమా వింగ్ అధ్యక్షులు మౌలానా అబ్దుల్ రషీద్ ,నాయకులు సగీర్ , ఖాజా , అర్షద్ , భాష తదితరులు పాల్గొన్నారు.

## ఆనందం 'వరి'ంచెన్!

**కాకినాడ,- నవభూమి :** ఎన్నాళ్లకెన్నాళ్లకు..అన్నదాతలకు ఆనందం వరించెన్..బకాయిలకు ఎదురు చూపుల్లేవు.. కాళ్లరిగేలా అధికారుల చుట్టూ తిరగడం లేదు.. ఖాతాలో డబ్బులు పడ్డాయో లేదో నెలలతరబడీ బ్యాంకుల వద్ద పడిగాపులు లేవు..ధాన్యం ఇచ్చిన కొన్నిరోజులకే ఏ మాత్రం ఆలస్యం లేకుండా నేరుగా ఖాతాల్లోకి డబ్బులు.. ఇదీ కూటమి ప్ర భుత్వం రాకతో జిల్లాలో మారిన అన్నదాతల పరిస్థితులు..జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ ధాన్యం సేకరణ ఎట్టకేలకు పూర్తికాగా ఇప్పటి వరకు సేకరించిన సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నుల కు అన్నదాతల ఖాతాల్లోకి ఏకంగా రూ.910 కోట్లకుపైగా కూటమి ప్రభుత్వం చెల్లించింది. ఐదేళ్ల తర్వాత తొలిసారి ధాన్యం బకాయిలకు అన్నదాతలు రోడ్డెక్కే పరిస్థితి లేకుండా ఠంఛ నుగా చెల్లింపులు జరిగాయి.గత వైసీపీ ప్రభు త్వంలో ఏటా అన్నదాతలకు నరకయాతనే.గత ఐదేళ్లూ నరకమే..వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు అన్నదాత లకు ధాన్యం డబ్బుల కష్టాలు పెరిగాయి. ధాన్యం డబ్బులు 21 రోజుల్లో చెల్లిస్తా మంటూ అప్పట్లో సీఎం జగన్ వరుసగా ఐదేళ్ల పాటు గొప్పలు చెప్పారు. కానీ ఆచరణలో ఏ యేడు దీన్ని నిలబెట్టుకోలేదు. ప్రతి ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో అన్నదాతల నుంచి ధాన్యం సేక రిం చడం, బాకీలు నెలలు గడుస్తున్నా ఇవ్వ కుండా వేధించడం పరిపాటి.ఎవరైనా రైతులు బాకీలకు రోడ్డెక్కితే అరెస్టులు చేయించింది. చివరకు బాకీ వివరాలు సైతం బయటకు పొక్క నీయొద్దని జిల్లా జేసీలు, పౌరసరఫరాల సంస్థను ఆదేశించి గుట్టు పాటించింది. వాస్తవానికి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 10.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు అన్నదాతలు డబ్బులు ఇవ్వ కుండా ముప్పుతిప్పలు పెట్టేది. లక్ష్యం కంటే తక్కువగా సేకరించిన ధాన్యానికి రూ.1,143 కోట్ల వరకు చెల్లించాల్సి వచ్చేది. కానీ ప్రభుత్వం మాత్రం ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరించిన తర్వాత మార్చి,ఏప్రిల్ దాటినా సరే చెల్లించా ల్సిన బాకీల్లో సగం కూడా అన్నదాతల ఖాతా ల్లోకి జమచేసేది కాదు. అటు రబీలోను ఇదే తంతు. రూ.700 కోట్ల వరకు చెల్లింపులు చేయాల్సి ఉంటే వాటినీ ఇచ్చేది కాదు. ఐదేళ్ల పాటు అన్నదాతలను అప్పటి వైసీపీ ప్రభుత్వం దారుణంగా వేధించింది. అనేక సార్లు కోనసమీ, కాకినాడ జిల్లాల్లో అన్నదాతలు బాకీల కోసం రోడ్డెక్కారు. తూర్పుగోదావరి జిల్లా రాజమ హేం ద్రవరానికి సమీపంలో ఓ మండలంలో ధాన్యం బాకీ కోసం ఓ రైతు ఏకంగా ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి. ఇలా గత వైసీపీ పాలనలో అనేక మంది అన్నదాతలు నరక యాతన పడ్డా రు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పరిస్థితులు మారిపోయాయి. కూటమి ప్రభుత్వంలో తొలిసారీ ఖరీఫ్ ధాన్యం సేకరణ కావడంతో ప్రభుత్వం ఎక్కడికక్కడ జాగ్రత్తలు తీసుకుంది.ఏ రైతుకు ఇబ్బంది లేకుండా అధికారులను అప్రమత్తం చేసింది.

### పంచాయితీరాజ్ వ్యవస్థను

# జగన్ నిర్వీర్యం

- వైసీపీ నేతలు పంచాయతీరాజ్ నిధులను పక్కదారి పట్టించారు
- అద్దంకి వైదెనలో రూ.50 లక్షలతో ముస్లిం కళ్యాణ మండపం
- రాజకీయాలకు అతీతంగా వైసీపీ సర్పంచ్ ల గ్రామాలకూ నిధులు
- ఆంధ్రప్రదేశ్ గ్రామాలను పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చేస్తాం
- రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువలు ప్రారంభం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్





**బాపట్ల - నవభూమి :** పంచాయితీరాజ్ వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశాడని ద్వారా గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.మండల పరిధిలోని వైదన గ్రామంలో శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా వైదన గ్రామంలో రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించబోయే ముస్లిం కళ్యాణ మండపానికి ఆయన శంకుస్థాపన చేశారు.అదే విధంగా రూ.20 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు,డ్రైనేజ్ కాలువలను గొట్టిపాటి ప్రారంభించారు.అనంతరం ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి గొట్టిపాటి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.శంకుస్థాపన చేసిన ముస్లిం కళ్యాణ మండపాన్ని నాలుగు నెలల్లో నిర్మాణం పూర్తి చేస్తామనరు.అదే విధంగా బడుగు,బలహీన వర్గాలకు చెందిన హాస్టళ్ల నిర్వహణ విషయంలో వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంభించిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.సంతమాగలూరులో సుమారు 200 మంది విద్యార్థులు ఉన్న హాస్టల్ వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహణ సరిగా లేకపోవడంతో పాముకాటు వలన ఒక విద్యార్థి మృతి చెందాడని గుర్తు చేస్తూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అక్కడ రూ 50 లక్షలతో కొత్త హాస్టల్ భవనాన్ని నిర్మించామని తెలిపారు.స్థానికంగా కూడా రూ 50 లక్షలతో మంచి హాస్టల్ భవనాన్ని నిర్మిస్తామని చెప్పిన ఆ హాస్టల్ లో విద్యార్థులను చేర్పించే బాధ్యత గ్రామస్తులు తీసుకోవాలని తెలిపారు.జాతిపిత గాంధీజీ ఆశయాలకు వ్యతిరేకంగా దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు అన్న మహాత్మా గాంధీ ఆశయాలకు విరుద్ధంగా జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి విషయంలో నిరంకుశంగా వ్యవహరించిందని మంత్రి మండిపడ్డారు.పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిన జగన్ గ్రామాల అభివృద్ధి నిధులను పక్కదారి పట్టించారని ఆరోపించారు.గ్రామ స్వరాజ్య స్థాపనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం గ్రామాలను బలోపేతం చేస్తుందనరు.రాష్ట్రంలోని అన్ని గ్రామాలను పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేస్తామన్నారు.రాజకీయాలకు అతీతంగా వైసీపీ సర్పంచ్ లు ఉన్న గ్రామాలకూ నిధులను సమానంగా విడుదల చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.రాష్ట్రంలోని మొత్తం 13,326 గ్రామ పంచాయితీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం రూ.998 కోట్ల నిధులు విడుదల చేసిందని వివరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవస్థలను గౌరవించే వ్యక్తి అని ఎన్నికల సమయంలోనే తాము రాజకీయం చేస్తామని మిగిలిన సమయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని గొట్టిపాటి స్పష్టం చేశారు.సీఎంగా పదవి అనుభవించిన జగన్ భద్రత విషయంలో అనవసర రాద్ధాంతం చేయడం సిగ్గు చేటన్నారు.చిత్తూరు జిల్లాలోనే చంద్రబాబు నాయుడుపై రాళ్ల దాడి చేయించిన ఘన చరిత్ర జగన్ కు ఉందనరు.తాము అటువంటి నీతిమాలిన రాజకీయాలు చేయడంల లేదని అటువంటి వాటికి కూటమి ప్రభుత్వం దూరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా తాము ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఆ రోజు శ్రీశైలం వెళ్తున్నారా.. దర్శనం ఆలస్యమయ్యే ఛాన్స్ జాగ్రత్త

**నంద్యాల, - నవభూమి :** శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతోన్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరుకానున్నారు. సోమవారం అంటే.. ఫిబ్రవరి 24వ తేదీ మధ్యాహ్నం విజయవాడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో గవర్నర్ సున్నిపెంట చేరుకోనున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక కాన్వాయి ద్వారా శ్రీశైలం చేరుకుంటారు.ఆ రోజు సాయంత్రం శ్రీభ్రమరాంబ సమేత శ్రీమల్లిఖార్జున స్వామి వార్లను ఆయన దర్శించుకుంటారు. అ రాత్రి శ్రీశైలంలోనే గవర్నర్ అబ్దుల్ నజీర్ బస చేయనున్నారు. ఆ మరునాడు.. అంటే ఫిబ్రవరి 25వ తేదీ ఉదయం సున్నిపెంట చేరుకుని.. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా గవర్నర్ అబ్దుల్ నజీర్ విజయవాడకు తిరుగు ప్రయాణం కానున్నారు.ఇక శివరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఫిబ్రవరి 23వ తేదీ అంటే ఆదివారం శ్రీశైలంలో కొలువు తీరిన అమ్మ, అయ్యవార్లకు సీఎం చంద్రబాబు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఆ రోజు సాయంత్రం 6.30 గంటలకు స్వామి వారిని సీఎం చంద్రబాబు దర్శించుకోనున్నారు. మరోవైపు ఫిబ్రవరి 25, 26 తేదీలలో రెండు రోజుల పాటు శ్రీశైలం టోల్ గేట్ల వద్ద భక్తుల వాహనాలకు ఎటువంటి రుసుం లేకుండా ఉచితంగా అనుమతించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

